సెల్ఫీ స్టాండ్ వచ్చేసింది



సెల్ఫీ స్టాండ్ వద్ద ఫొటో దిగుతున్న యువకుడు

వైరా: ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా వైరాలో సెల్ఫీ స్టాండ్ ఏర్పాటు చేశారు. మంగళవారం వైరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాండ్ వద్ద పలువురు యువతీ యువకులు ఫోటోలు దిగి సందడి చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత సెల్ఫీ దిగి పోస్టు చేసేందుకు సెల్ఫీ స్టాండ్ ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

ఉచిత కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

సత్తుపల్లిటౌన్: స్థానిక జవహర్‌నగర్‌లోని విశ్రాంత ఉద్యోగు సంఘం భవనంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో నాయకులు చెంచిరెడ్డి, కేశవరెడ్డి, బద్రుద్దీన్, రామిశెట్టి సుబ్బారావు, ప్రకాశరావు, కృష్ణయ్య, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు సైన్స్ సెక్షన్లు మంజూరు

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సైన్స్ సెక్షన్లు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎస్ శాస్త్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ సెక్షన్లు లేకపోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్తున్నారని, 2024–25 విద్యా సంవత్సరానికిగాను బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ రెండు కోర్సులు మంజూరైనట్లు పేర్కొన్నారు. వీటితో పాటు బీఏ, బీకాం, బీఎస్సీ కంప్యూటర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అడ్మిషన్ల సమాచారానికి 9441786508 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. కళాశాలకు సైన్స్ సెక్షన్లు మంజూరు కావడంపై వైస్ ప్రిన్సిపాల్ కె. రవికుమార్ అధ్యాపక బృందం జి.అరుణకుమారి, ఇందిర, సుజాత, వీరన్న, అఫ్రోజ్, శ్రీనివాసరావు కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్, షేక్ జమీర్, ఉపాధ్యక్షుడు పాగి బాలస్వామి హర్షం వ్యక్తం చేశారు.

కేసు నమోదు

చింతకాని: మండల పరిధిలోని చినమండవ గ్రామానికి చెందిన మల్లవరపు వంశీపై పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇసుక తట్ట విషయంలో బండ్ల నాగులుతో వంశీ గొడవపడి దాడిచేశాడు. ఈ మేరకు నాగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. అదేవిధంగా మండలపరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ త్రివేణి అదే గ్రామానికి చెందిన జొన్నలగడ్డ రేణుకపై గొడవపెట్టుకుని దాడిచేసింది. ఈ మేరకు రేణుక ఫిర్యాదు మేరకు త్రివేణిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఆలయాల్లో అన్నదానం



భక్తాంజనేయస్వామి ఆలయంలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం, వేంసూరు రోడ్ శ్రీ మెట్టాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యగారిపేట ఆలయంలో నాగళ్ల శ్రీనివాసరావు, శశికళ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, నాగళ్ల ప్రసాద్, బొంతు మాధవరావు, వల్లభనేని ప్రవీణ్, మిద్దే రామకృష్ణ, పురుషోత్తం, రజిని పాల్గొన్నారు.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు

చింతకాని: మండల పరిధిలోని మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై మంగళవారం చెట్టు విరిగిపడింది. భారీగా వీచిన ఈదురుగాలులకు ప్రధాన రహదారిపై చెట్టు విరిగి పడటంతో రహదారికి ఇరువైపుల కొద్దిసేపు వాహనాలు నిలిచిపోయాయి. చెట్టు విరిగి పడే సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవటంతో ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న పోలీసు సిబ్బంది చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఓటింగ్ శాతం పెంపే లక్ష్యం

- విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు
- ర్యాలీలు, సమావేశాల ద్వారా అవగాహన
- ఓటర్లు ముందుకొచ్చేలా అధికారుల చర్యలు



అపార్ట్‌మెంట్ వాసులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

సత్తుపల్లిటౌన్: ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. వజ్రాయుధంలాంటి ఓటును సమర్థవంతంగా వినియోగిస్తేనే మంచి భవిష్యత్ కోసం పనిచేసే నేతలు ఎన్నికవుతారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలంటూ ఎన్నికల అధికారులు ఎన్నో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను జోడిస్తూ వినూత్నంగా అవగాహన కల్పిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పరిశీలించిన అధికారులు ఈ ఎన్నికల్లో మరింత పెంచేందుకు దృష్టి సారించారు.

పెరిగిన పోలింగ్ కేంద్రాలు..

అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలు ఎన్నికలు నిర్వహించగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 294 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదనంగా రెండు పోలింగ్ కేంద్రాలను పెంచారు. వీటిలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నారు.

పోలింగ్ శాతం తగ్గిన కేంద్రాలపై..

గత ఎన్నికల్లో పలు కేంద్రాలలో తక్కువ పోలింగ్ శాతం నమోదైంది. ఆయా కేంద్రాలను గుర్తించిన అధికారులు బూత్ లెవల్ అధికారులతో ఇంటింటా సర్వే చేయించి ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకునేలా అవగాహన పెంపొందించారు. ఎన్ఆర్ఐలు, పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో తక్కువ పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు.

సమయం పెంచడంతో..

అసలే భానుడు భగభగలతో ఇళ్లల్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఈ నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచటం కోసం పోలింగ్ సమయంలో మార్పులు చేస్తూ ఎన్నికల సంఘం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల పోలింగ్ కొనసాగనుంది. మరోపక్క ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించారు. మహిళలకు రంగవల్లుల పోటీలతో అవగాహన పెంపొందించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్య హక్కుగా ఓటును వినియోగించుకోవాలని అధికారులు వివరిస్తున్నారు.

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	ఓటర్లు
సత్తుపల్లి	294	2,43,043
మధిర	268	2,22,160
వైరా	252	1,93,389

స్వీప్ ఆధ్వర్యాన..

ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఓటర్లందరూ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వీప్ ఆధ్వర్యాన పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్‌శాతం మెరుగ్గా ఉండేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం నింపుతోంది. కళాశాలల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, అపార్ట్‌మెంట్ వాసులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. రద్దీ ప్రాంతాలలో ఓటర్ సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేశారు. 2కే రన్‌తో ఓటు వినియోగంపై అవగాహన పెంచారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు లేఖలు అందించి సంతకాలు చేయించారు.



2కే రన్‌లో అధికారులు, విద్యార్థులు (ఫైల్)



సెల్ఫీ పాయింట్ వద్ద అధ్యాపకురాలు, విద్యార్థినులు

కాంగ్రెస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు



తల్లాడ: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ: కాంగ్రెస్ గెలుపు ఖమ్మం అభివృద్ధికి మలుపు అని, కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీ ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ మండలం రామానుజవరం, పాతమిట్టపల్లి, రేజర్ల, తెలగవరం, నూతనకల్, రంగంబంజర, మల్సూర్ తండా గ్రామాల్లో ఆమె సోమవారం రాత్రి పర్యటించారు. పొంగులేటి శ్రీలక్ష్మి, కాపా సుదాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, మువ్వా రోశయ్య, కె.ప్రభాకర్‌రావు, విద్యాసాగర్‌రావు, ఎముకపాటి అప్పారావు, అయిలూరి బాబు, మీర్జా మహబు, మాగంటి వెంకటేశ్వర్లు, చిత్తలూరి రమేష్ పాల్గొన్నారు.

పెనుబల్లి : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొంగులేటి శ్రీలక్ష్మి, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, పంది వెంకటేశ్వరరావు, దొంతు మాధవరావు, కమలాకర్‌రావు, బుక్కా కృష్ణవేణి, గూడూరు మాధవరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం..

వైరారూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాణోతు విజయభాయి, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, నర్సింహారావు, అశోక్ పాల్గొన్నారు.

మధిర: రామసహాయం రఘురామ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలోని 21, 9 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి రమేష్, నాయకులు చెరుకూరి నాగార్జున తదితరులు ఉన్నారు. మండలంలోని చిలుకూరులో నిడమానూరు వంశీ, ఇల్లందులపాడులో బోడేపూడి గోపి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

కొణిజర్ల: రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ , సీపీఐ, సీపీఎం నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ గోసు మధు, నాయకులు శ్రీను, రాయల పుల్లయ్య, యర్రా బాబు, దొండపాటి రమేష్, వీరభద్రం, కృష్ణయ్య, కృష్ణ, రమేష్, కుటుంబరావు, భరత్, మోష, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిటిజన్స్ ఫోరం మద్దతు..

సత్తుపల్లిటౌన్: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్.రఘురాంరెడ్డికి తెలంగాణ సిటిజన్స్ ఫోరం మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ కృష్ణమోహన్ ప్రకటించారు. సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్‌లను కలిసి మద్దతు తెలిపారు. సంఘ బాధ్యులు దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, కొండల్‌రావు, సీతారామయ్య, రమణ, కృష్ణయ్య, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, బండారు నర్సింహారావు, నాగిరెడ్డి ఉన్నారు.



వైరారూరల్: మాట్లాడుతున్న పొంగులేటి మాధురి



మధిర: ప్రచారం చేస్తున్న నాయకులు

సంక్షేమం, అభివృద్ధి చూసే చేరికలు



ఎర్రుపాలెం: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దుర్గాప్రసాద్

ఎర్రుపాలెం: కాంగ్రెస్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి చూసే పార్టీలోకి చేరుతున్నారని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. మండలంలోని మీనవోలు, ఎర్రుపాలెం, జమలాపురం, రేమిడిచర్ల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మాజీ జెడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్‌రెడ్డి, ఎర్రుపాలెం మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చిన్నం రాము, నాయకులు గుర్రాల పుల్లారెడ్డి, హుస్సేన్ తదితరులు కాంగ్రెస్‌లోకి చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు, గోవర్ధన్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, దేవరకొండ రాజీవ్‌గాంధీ, శీలం వెంకట్రావిరెడ్డి, వేమిరెడ్డి అనురాధ, శ్రీనివాసరావు, యన్నం పిచ్చిరెడ్డి, బుర్రా నారాయణ, షేక్ జానీబాషా, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకటనర్సయ్య, సూరంశెట్టి రాజేష్, నాగిరెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, మేదరి వీరప్రతాప్, అడ్డగొడ ఐలయ్య, నర్సింగ్ శ్రీనివాస్, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, సురేందర్, గుగులోత్ భీముడు, ధరావత్ వినోద్ పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: రఘురాంరెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 12వ వార్డులో పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి.కమల్‌పాషా, ఎండి.గఫార్‌ఖాన్, గోపాలరావు, సలీమాఖాతూన్, నాగలక్ష్మి, గాదె చెన్నారావు, పింగళి సామేలు, రమేష్ పాల్గొన్నారు.



కారేపల్లి: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమక్షంలో..



సత్తుపల్లిటౌన్: మట్టా దయానంద్ సమక్షంలో..

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న హెల్ప్‌లైన్ సభ్యులు

కారేపల్లి: మండలంలోని పొలంపల్లికి చెందిన కొర్స కిరణ్ ఎద్దుపొడవడంతో వెన్నుముక్కకు తీవ్రగాయాలై మంచానికి పరిమితం కాగా ఇల్లెందుకు చెందిన ఆదివాసీ హెల్ప్‌లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, అధ్యక్షుడు కుర్సం అంజయ్య రూ.17,500 మంగళవారం ఆర్థిక సాయం అందించారు. హెల్ప్ లైన్ కోశాధికారి ఉండం నాగేందర్‌రావు, ఉపాధ్యక్షుడు చావల రమేష్‌బాబు, కొర్స రాజేష్, చీమల కృష్ణయ్య, పూనెం శివరాం తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వైరారూరల్: వైరాలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యాన ఎలాంటి అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపై చర్చలు, తీర్మానాలు చేసే అవకాశం లేనందున జనరల్ బాడీ సమావేశాన్ని ముగిస్తున్నట్లు ఎంపీపీ వేల్పుల పావని ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దింపాలి

కల్లూరు/ తల్లాడ: దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నరేంద్ర మోదీని ఓడించి గద్దె దింపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. తల్లాడ మండలం పినపాకలో, కల్లూరులో మంగళవారం సీపీఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మోదీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం రాజ్యాంగం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. కల్లూరులో నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి దామాల దయాకర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, షేక్ రంజాన్, వెంకట్‌నారాయణ, తల్లాడలో వెంకటేశ్వర్లు, స్వర్ణ రాయప్ప, ఎస్.కె.రంజాన్, పటాన్ మదార్ ఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేటలో ఐదు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిసాయి. ఈ మేరకు ప్రథమ బహుమతి రూ.20 వేలు చీమలపాడు, రెండో బహుమతిని ఎర్రబోడుతండా జట్లు గెలుచుకున్నాయి. దాతలు బాణోతు వీరునాయక్ , భూక్య జగ్యా, భూక్య రవి విజేతలకు బహుమతులు అందజేసారు. కమిటీ సభ్యులు డీఆర్‌కేవీ వినోద్‌కుమార్, భూక్య హరిదాస్, నర్సింహారావు, భూక్య చంటి, మాళోతు చిరంజీవి పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

కల్లూరురూరల్: మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన చెన్నూరు, చిన్నకోరుకొండిలను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకుడు సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కోల్టే మంగళవారం పరిశీలించారు. ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఓటింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆర్ఐ స్టాలిన్, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడిన గేదెలు

చింతకాని: మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఆరు గేదెలు వ్యవసాయ బావిలో పడిన గేదెలను మంగళవారం గ్రామస్తులు సురక్షితంగా బయటకు తీశారు. మేత కోసం సోమవారం అడవికి వెళ్లిన గేదెలు నీళ్ల తాగేందుకు వ్యవసాయ బావిలోకి దిగి ప్రమాదవశాత్తు జారి బావిలో పడ్డాయి. మంగళవారం ఉదయం ఉపాధి పనులకు వెళ్లిన కూలీలకు వ్యవసాయ బావిలో పడిన గేదెలు కనిపించటంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. వ్యవసాయ బావి వద్దకు చేరుకున్న గ్రామస్తులు సుమారు మూడు గంటల పాటు శ్రమించి బావిలో నుంచి గేదెలను సురక్షితంగా బయటకు తీశారు.

డంపింగ్‌యార్డుకు చేరని చెత్త

ముదిగొండ: రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం పరిపాటి అయింది. ప్రతీ పంచాయతీ కార్యాలయానికి పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ అధికారులు ఉన్నప్పటికీ రోడ్ల వెంట చెత్త డంపింగ్ యార్డులా తలపిస్తోంది. మండలంలోని బాణాపురంలో రోడ్ల వెంట చెత్తను పడవేస్తున్నారు. ఆ చెత్తను అక్కడి నుంచి చెత్త డంపింగ్ యార్డుకు తరలించి పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్లాస్టిక్, ఇనుము, గాజు సీసాలు వేరు చేసేందుకు వర్మి కంపోస్టులకు ప్రత్యేక షెడ్డుల నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిలో ఇవన్నీ తరలించి వేరు చేయాల్సిన అవసరముంది. కాని ఇది అక్కడ కనిపించకపోవడంతో రోడ్ల వెంట చెత్త డంపింగ్, వర్మికంపోస్టు షెడ్డులకు చేరట్లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



బాణాపురంలో ప్రధాన రోడ్డు పక్కనే వేసిన చెత్త

నామాను అధిక మెజారిటీతో గెలిపించాలి



బోనకల్: ప్రచారం చేస్తున్న కమల్‌రాజ్

బోనకల్: ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ కోరారు. మంగళవారం మండలంలోని ముష్టికుంట్ల, చిరునోముల గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ కొండ, వేమూరి ప్రసాద్, హుస్సేన్, కాకాని శ్రీనివాసరావు, కంచర్ల అచ్చయ, సుధాకర్‌రావు, జెర్రిపోతుల రవీంద్ర తదితరులున్నారు.

సైనికుల్లా పని చేయండి..

సత్తుపల్లిటౌన్/ పెనుబల్లి: నామా నాగేశ్వరరావు గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లిలోని సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య నివాసంలో, పెనుబల్లిలో సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సత్తుపల్లిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ, చల్లగుండ్ల కృష్ణయ్య, కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎస్‌కె.అయూబ్‌పాషా, రూత్‌క్రిష్టియాన, ఎస్‌కె.ఛాంద్‌పాషా, కృష్ణారావు, మధు, అంకమరాజు, నర్సింహారావు, రఘు, అనిల్, పెనుబల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నాయకులు వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు, అశోక్‌కుమార్, తావునాయక్, ఎంపీటీసీ సురేష్‌బాబు, సుధాకర్‌రావు, అప్పారావు, సీతారాములు పాల్గొన్నారు.

చింతకాని: నామా నాగేశ్వరరావును గెలిపించాలని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మండల పరిధిలోని నాగిలిగొండ, కోమట్లగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు తిరుమలరావు, మంకెన రమేష్, గడ్డం శ్రీను, సురేష్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

కల్లూరురూరల్: నామా నాగేశ్వరరావు గెలుపు కోసం మండలంలోని గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, కట్ట అర్లప్పా, మేకల కృష్ణ, జక్కంపూడి కిషోర్, రమాదేవి, భాస్కర్‌రావు, కమిలి, ఉబ్బన వెంకటరత్నం, జమలయ్య, రాజు పాల్గొన్నారు.

బీజేపీతోనే సంక్షేమం సాధ్యం..

సత్తుపల్లిరూరల్: బీజేపీతోనే సంక్షేమం సాధ్యమని, ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావును గెలిపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ కోరారు. సత్తుపల్లి పట్టణంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం సత్తుపల్లి ప్రాంతానికి కోట్లాది రూపాయలను కేటాయించిందన్నారు. బుగ్గపాడు ఫుడ్‌పార్కు, సత్తుపల్లి రైల్వేలైన్, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి కోట్లాది రూపాయలను మోదీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందకుండా ఉండడానికి కారణం ఇంతకు ముందు ఎన్నికైన బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులే కారణమన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రహ్మతుల్లా, సుబ్రహ్మణ్యం, కార్తీక్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ నరేష్, చందు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీకే సంపూర్ణ మద్దతు..

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఇసనేపల్లి అశోక్ అన్నారు. మంగళవారం సత్తుపల్లిలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగ జాతి అభివృద్ధి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే సాధ్యమన్నారు. నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గోళ్లమూడి శ్రీను, కలపాల ఏసు, లక్ష్మణరావు, జె.అశోక్ పాల్గొన్నారు.

తలపై కుండలతో ప్రచారం..



కుండతో ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగ్రాం నాయక్, అనుచరులు

సత్తుపల్లి: గిరిజన సాంప్రదాయ వేషాధారణతో ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగ్రాం నాయక్ తలపై కుండ మోస్తూ.. డప్పు వాయిద్యాలు, లంబాడీ నృత్యాలతో మంగళవారం సత్తుపల్లిలో పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్‌కు తగ్గ అవకాశం లేకపోవటంతో మరింత పేదలుగానే ఉంటున్నారన్నారు.